# భారతీయ జనతా పార్టీ

(సెంట్రల్ ఆఫీస్)

11, అశోక్ రోడ్, న్యూ ఢిల్లీ – 110001

టెలిఫోన్ నెంబర్: 011-23005700; ఫాక్స్ : 011-23005787

తేదీ: ఫిబ్రవరి 28, 2014

## బీజేపి జాతీయ సంవాద్ధాత, ఎం.పి., శ్రీ ప్రకాష్ జావదేకర్ గారి పత్రికా ప్రకటన

1. బీజేపి ప్రధాన మంత్రిత్వ అభ్యర్ధి శ్రీ నరేంద్ర మోడీ ప్రవేశ పెట్టిన ఆర్ధిక ప్రణాళికపై బహిరంగ చర్చకు రావాలని ఆ పార్టీ కాంగ్రెస్ పార్టీకి సవాలు విసురుతున్నది. ఆయన ప్రసంగాల్లో చిన్నచిన్న తప్పిదాలను వెతికే కాంగ్రెస్ కి శ్రీ నరేంద్ర మోడీగారు ప్రకటించిన స్పష్టమయిన మార్గదర్శక సూత్రాలు విన్న తరువాత మాటలు రాలేదు.

   ఆర్ధిక వ్యవస్థను చక్కదిద్దేందుకు ఆయన చాలా ప్రణాలికలను వేలువరిచారు. నమ్మకం పెరిగితే పెట్టుబడులు పునరుద్ధరించ వచ్చు, సుస్థిర పాలనకు కూడా అది సోపానం అని తెలిపారు. త్వరిత నిర్ణయాలు, సుపరిపాలన. విధానాల ప్రకటన కంటే విధాన అమలుకు ప్రాధాన్యతను ఇవ్వాలి. అభివృద్ధి సాధన అనేది ప్రజా ఉద్యమంలా సాగాలి. మౌళిక వసతులు, నైపుణ్యం పెంపు ద్వారా ఉపాదికల్పన. ప్రజాస్వామ్యాన్ని, జనాభా సమతుల్యం, డిమాండు లాంటి అంశాలను సరిగ్గా వాడుకోవడం అవసరం.
   ఆయన ఢిల్లీలో ప్రసంగించిన మూడు సభల్లో యు.పి.ఎ. ప్రభుత్వం యొక్క విఫలతను వెలుగెత్తి చాటారు, దానితో పాటు ఆర్ధిక వ్యవస్థను పునరుద్ధరించడం ఎలా అనే విషయాన్ని కుణ్ణంగా చర్చించారు. కాంగ్రెస్ ఈ సవాలును ఆమోదిస్తే ఆయన ప్రవేశపెట్టిన అంశాలపై చర్చను ప్రారంభించ వచ్చు.

2. పది నెలల కాలంలో పది దుర్ఘటనలు నౌకాదళం దుర్గతిలో ఉన్నాడని తెలుపుతున్నది. ఈ దుర్గతికి బాధ్యులు యు.పి.ఎ. ప్రభుత్వం, అది మన రక్షణ దళంలోని ఈ కీలక దళాన్ని విస్మరించింది. నౌకాదళ అధిపతి పదవికి రాజీనామా చేసారు. ఈ రంగంలో జరిగిన దుర్ఘటనలు నౌకాదళ అధిపతిని "బాధించాయని" రక్షణ మంత్రి అన్నారు. కాని దానికి బాధ్యత రక్షణ మంత్రి వహించాల్సి ఉన్నది. జన నష్టం, ఆస్తి నష్టం, దేశ పరపతి నష్టం జరిగినప్పటికీ ప్రధాన మంత్రి, రక్షణ మంత్రి ఎందుకు 'బాధపడడం లేదు" అని దేశ ప్రజలు ఇప్పుడు అడుగుతున్నారు. అందువలన, రక్షణ మంత్రి దీనికి బాధ్యత వహించి, వెంటనే రాజీనామా చేయాలి. బీజేపి మరణించిన ఇద్దరు నావికాదళ దీరులకు నివాళులు అర్పిస్తున్నది.

నౌకాదళం అవసరాలను పూర్తిగా విస్మరిస్తున్నట్టు రక్షణ శాఖ స్టాండింగు కమిటీ వివిధ నివేదికల్లో, బడ్జెట్టు కేతాయింపుల సమయంలోను, నౌకాదళానికి అవసరమైన ఆయుధాల సేకరణ సమయంలోనూ తెలిపింది. చాలా సుబ్మరిన్లకు వయసు మళ్ళింది, పాతిక సంవత్సరాల క్రితం కొనుగోలు చేసిన అవి ఇప్పటికి బలహీనపడి పోయాయి. ఈ వయసు మళ్లిన సుబ్మరిన్లను క్రొత్త స్కోర్పెన్ సుబ్మరిన్లతో మార్చాలని ప్రభుత్వం అనుకోన్నది. కానీ స్కోర్పెన్ పథకం దెబ్బతిన్నది, అది ఇప్పటికీ అనుకొన్న ప్రగతిని సాధించలేదు. ఉన్న యంత్రాలనే క్రమబద్ధంగా సరిచూసుకోనేందుకు కావలసిన డబ్బు లేకపోవడం జరుగుతున్నది. ఇటీవల దుర్ఘటనకు లోనయిన 'సింధు రత్న' ను మరమ్మత్తు చేసినపుడు దాని పురాతన బ్యాటరీలను మార్చకపోవడం కాంట్రాక్టును ఆలస్యంగా ఇవ్వడం వలన జరిగింది. దానివలన రావానాలో దుర్ఘతనకు లోనయ్యింది. సి.ఎ.జి. 2008-09, 2010-11 సంవత్సరాలకు ఇచ్చిన తమ నివేదికల్లో ఈ విషయాలను పేర్కొన్నారు.

**(ఇంజినీర్ అరుణ్ కుమార్ జైన్)**

*ఆఫీసు సెక్రటరి*